


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు 8


## నైపుణ్యం మెరుగుపర్చుకోవడంతో...

# అద్భుత అవకాశాలు





- 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం
- గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం
- గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ లో మంత్రి నారా లోకేష్

**విజయవాడ బ్యూరో, ఆగస్టు 6, మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్‌లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో "సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేసే మిగతా 2లో

- విస్తృత తనిఖీలు చేపట్టిన కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం

## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ & సెర్చ్ ఆపరేషన్




మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ఈ తనిఖీలు ముమ్మరంగా కొనసాగించబడ్డాయి. అనుమానాస్పద ప్రాంతాలలో పోలీసులు జల్లెడ పట్టి, ప్రతి గల్లీ, వీధిని, ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

2



## ఆక్రమణల చెరలో..

### పాత గవర్నమెంట్ హాస్పటల్ భవనం

**నాగాయలంక ఆగస్టు 6 మేజర్ న్యూస్ :** మండలంలోని నాగాయలంక గ్రామంలో దివంగత తలశిల కుటుంబరాయుడు వారి ధర్మపత్ని రత్తమ్మ సహృదయంతో దివిసీమ ప్రాంత వాసులకు తమ వంతుగా సహాయం చేయాలని, చెట్లు ముళ్ళ పోదలతో నిండి నడక దారి లేని పరిస్థితులలో గ్రామంలోని పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సహాయం చేయాలని ఉద్దేశంతో వారికి గల ఇంటి ఆవరణ మొత్తం పేద ప్రజల సహాయార్థం గవర్నమెంట్ హాస్పటల్‌గా రాసి ఇవ్వటం జరిగింది. దాతలు ఇచ్చిన టు వంటి ఆవరణలో వైద్య శాఖ వారు ప్రభుత్వ సహాయ సహ కారములతో ఉచిత వైద్యము అందించు ట జరుగుతున్నది. చుట్టు పక్కల పల్లెటూరు లో గల గ్రామాల ప్రజలు గవర్నమెంట్ డాక్టర్ వద్ద పరిక్షలు పోంది, మందులు, తీసుకొని బాధను తొలగించు కొని సంతోషము వ్యక్త పరుచుతు న్నారు. ఈ మధ్య కాలంలో నూత నముగా గవర్న మెంట్ హాస్పిటల్ భవనము ను ఊరికి చివరగా ఏర్పాటు చేయుట చేత అచట వైద్య సదు పాయాలు ఏర్పాటు చేసి ఉన్నారు. గ్రామాలలో పని చేయు ఆశా వర్కర్లు మాత్రం ఈ ప్రదేశంలోనే ఆక్రమణకు గురి కాగా మధ్య భాగంలో గల ఉన్నహాస్పటల్ ఆవరణలో ఉండి ఇంటింటికి తిరిగి పిల్లలకు పెద్దలకు ఉచిత మందులు పంపిణీ, చేయుచున్నారు. మిగతా 2లో...



రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై

## ప్రత్యేక దృష్టి

- స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై నిరంతరం అప్రమత్తం
- సమన్వయంపరంగా ఎక్కడా సమస్య ఉండకూడదు
- పెండింగ్ పనులను సత్వరం పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో

# నైపుణ్యం మెరుగుపర్చుకోవడంతో అద్భుత అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం**

దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్ల లో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం**

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

**గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు**

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్ లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నా వద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్ లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై సీఎం చంద్రబాబు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రా ముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్ తో కలిసి పనిచే స్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

**గ్రీన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా ఆంధ్రప్రదేశ్ అవతరణ**

**విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్**

విజయవాడ నోవాటెల్ లో నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకురావడానికి కారణం అప్పట్లో సౌర, గాలి విద్యుత్ పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి ఎవ్వరూ ముందుకు రాకపోవడమేనన్నారు. దానికి కారణం గత ప్రభుత్వ అనుభవాల కారణం కావొచ్చన్నారు. అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చారన్నారు. గుజరాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో టీమ్ హాజరయ్యామన్నారు. ఆ మీట్ లో రెన్యువబుల్ ఎనర్జీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది ముఖ్యమంత్రి ఒక్కరేనన్నారు. ఆ తర్వాత రాష్ట్రంలో 160 గిగా వాట్స్ రెన్యువబుల్ ఎనర్జీ స్థాపక లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ముఖ్యమంత్రి మీద నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పెద్ద ఎత్తున ఎంవోయూలు చేసుకున్నామన్నారు. పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడుదారులు ముందుకొస్తున్నారన్నారని, పెట్టుబడులను గ్రౌండింగ్ చేసే కార్యక్రమానికి వెళ్లాలన్నారు. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. స్కిల్ లేని యువతకు స్కిల్స్ లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు. వలస ప్రాంతమైన ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతంలో సైతం కొత్త పరిశ్రమలు గ్రౌండింగ్ చేసే పనిలో ఉన్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం గ్లోబల్ గా మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్స్ లో శిక్షణ అందించాలని ఆదేశించారన్నారు. రాబోయే కాలంలో గ్రీన్ ఎనర్జీ లో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. గ్రీన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా ఆంధ్రప్రదేశ్ అవతరించనుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రాభివృద్ధికి విశేషంగా పని చేస్తున్నారన్నారు.

నెడ్ క్యాప్ (ఎన్ఆర్ఇడిసిఏపి– న్యూ & రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్..) వైస్ చైర్మన్, ఎండీ ఎం. కమాలాకర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 (ఏపి ఐసిఇ పాలసీ 2024)ను చాలా పటిష్టంగా చేసి రాష్ట్రానికి అందించారన్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చే ఎకో సిస్టమ్ కు అనుకూల పరిస్థితులను రాష్ట్రంలో కల్పించడం జరిగిందన్నారు. స్కిల్ లో శిక్షణ అందించడంతోపాటు గ్రామీణ యువత, ట్రైబల్ యువతతో మమేకం అవ్వాల్సి ఉందని, దానివల్ల లోకల్ గా వీరు పట్టిష్టం అవుతారన్నారు. అప్పుడే రూరల్ ఎకానమీ, ట్రైబల్ ఎకానమీ పరిపుష్టం అవుతుందన్నారు. క్లీన్ ఎనర్జీ వాల్యూ చైన్ పెరగాలంటే స్కిల్డ్ ఫోర్స్ రాష్ట్రంలో ఉండాలని, స్కిల్డ్ ఫోర్స్ ఉంటే త్వరితంగా లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. ముందుగా స్వాగతోపన్యాసం చేసిన స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సీఈవో రిత్వికా భట్టాచార్య



## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఒక్కరి యొక్క ఆధార్ కార్డులను పరిశీలించి వారి యొక్క వివరాలు నిజమా కాదా నిర్ధారణ చేసుకున్నారు. ఈ ఆపరేషన్ లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, గంజాయి, ఇతర నిషేధిత ఉత్పత్తుల నిల్వలు, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన పత్రాలు లేకుండా నిలిపివేయబడిన వాహనాల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. బందరు సబ్ డివిజన్ పరిధిలోని ఇనకుదురు పోలీస్ స్టేషన్, ఓగిసు పేటలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో చల్లపల్లి పోలీస్ స్టేషన్ నారాయణరావు నగర్‌లో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో 46 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను సీజ్ చేయడం జరిగింది. గన్నవరం సబ్ డివిజన్ పరిధిలోని పెనమలూరు పోలీస్ స్టేషన్ సనత్ నగర్ కాలనీలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 24 ద్విచక్రవాహనాలు గుర్తించి స్టేషన్ కు తరలించారు.గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో గుడివాడ వన్ టౌన్ ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో 30 ద్విచక్ర వాహనాలు ఎంతో కాలంగా తప్పించుకు తిరుగుతున్న ఒక సస్పెక్ట్ షీట్ హోల్డర్ ను గుర్తించారు.ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం నేరాల నివారణతో పాటు ప్రజల్లో భద్రతా భావన కల్గించడం. పోలీసుల ఉనికి ప్రతి ప్రాంతంలో కనిపించేలా చేసి, నేర ప్రవృత్తిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టబడిందని అధికారులు తెలిపారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీయొక్క ప్రదేశంలో సంచరిస్తున్నట్లయితే వారి యొక్క వివరాలను తక్షణమే పోలీసు వారికి అందజేయాల్సిందిగా తెలిపారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసు అధికారులు హామీ ఇచ్చారు.కేవలం ఇవే కాకుండా మీ పరిధిలో ఏ సమస్య ఉన్న నేరుగా పోలీసు వారి సహాయాన్ని పొందవచ్చని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారుల సమన్వయంతో, స్థానిక ప్రజల సహకారంతో ఈ తనిఖీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. భవిష్యత్తులోనూ ఇటువంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలియజేశారు.

## ఆక్రమణల చెరలో పాత గవర్నమెంట్ హాస్పటల్ భవనం

(మొదటిపేజీ తరువాయి)

హాస్పటల్ ఆవరణలోని కొంత భాగమును మరుగు దొడ్లు గా నాగయలంక గ్రామపంచాయతీ సభ్యులు, అధి కారులు మార్చి రోడ్డు పక్కన ఉన్న పార్కింగ్ ప్లేస్ లేని నూతనముగా నిర్మించిన వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపము, నకు వచ్చే వారికి మరుగు దొడ్లుగా,లె ట్రీన్ ట్యాంకు గా మార్చి గ్రామపంచాయితీ నిధులతో ఒక వ్యక్తిని అచ్చట నియ మించి, స్థల దాతల ఆశయము నెరవేర నియ కుండా చేసి, పార్కింగ్ ప్లేస్ లేకుండా చేసి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేయుచున్నారు. పక్క నున్నటు వంటి వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం ఆవరణ కూడా ఒకరు దాతలు సమకూర్చిన శ్రీ పార్వతీ సమేత నగ రేశ్వర స్వామి దేవస్థాన మునకు ఇచ్చిన భూమి యే కావటం విశేషం,హాస్పటల్ భాగంలో నిర్మాణం చేసిన మరుగుదొడ్లు పార్కింగ్ ప్రదేశము లేకుండా శ్రీ పార్వతీ సమేత నగ రే శ్వర స్వామి వారి దేవస్థానము నకు కళ్యాణ మండపం నకు ఇచ్చిన





పర్మిషన్లు ఎంత వరకు సమంజసము అనుచు గ్రామం లోనికి వచ్చు వాహనదారులు, రిక్షా కార్మికులు, నడక దారులు నడి చేటి మార్గము లేక కళ్యాణమండపంలో కార్యక్రమాలు జరిగే సమయంలో ఇబ్బందు లకు గురి అవు తున్నారు దీనిపైన గ్రీవెన్స్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేసినను ఎటు వంటి స్పందన లేదని ప్రజలు నిరుత్సాహ పడుతున్నారు.

గ్రామములోని సమ స్యను అధికార పూర్వ కంగా, స్థల దాతల ఉద్దేశ మునకు, అనుకూలముగా ఎంక్వ యిరీ చేసి నిబంధన లకు విరుద్ధంగా చేయుచున్న వ్యక్తుల పైన తగిన చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు న్యాయం చేయవలసిందిగా ట్రాఫిక్ సమస్యను పరిష్కారము చేస్తారని నాగాయలంక, చుట్టు పక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రక్షిత తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06, మేజర్ న్యూస్ :** స్వచ్ఛమైన తాగునీటిని పొందడం ప్రజల హక్కు అని.. ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరాలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్)పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో నీటి వనరులు, తాగునీటి సరఫరా వ్యవస్థలపై చర్చించి.. గుర్తించిన సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేయడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 104 ఆవాసాలకు తాగునీటిని అందించే మైలవరం సమగ్ర రక్షిత మంచినీటి (సీపీడబ్ల్యూ) పథకంతో పాటు జిల్లాలోని మొత్తం 19 సీపీడబ్ల్యూ పథకాల ద్వారా నిరంతరం తాగునీటి సరఫరాలో సమస్యలు ఎదురుకాకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తిచేయడం, బిల్లుల చెల్లింపులు, అవసరమైన మరమ్మతులు



చేయడం, పైపులైన్ల లీకేజీలు వంటివి లేకుండా చూడటం, పంపు హౌస్, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడటం వంటివాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర సమీక్షలు అవసరమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, డీఈ వి.రవికుమార్, ఏఈ దయానంద్, కాంట్రాక్టర్ వి.రామారావు తదితరులు పాల్గొన్నారు...

# ఆరోగ్య బీమా విభాగంలో మణిపాల్ సిగ్నా సర్వా '2025 సంవత్సరపు ఉత్పత్తి'గా ఎంపికైంది




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ స్వతంత్ర ఆరోగ్య బీమా సంస్థలలో ఒకటైన మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్, దాని ప్రధాన ఉత్పత్తి అయిన మణిపాల్ సిగ్నా సర్వాకు ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది, ఇది 17వ ఎడిషన్ ప్రొడక్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డులలో ఆరోగ్య బీమా విభాగంలో '2025 సంవత్సరపు ఉత్పత్తి'గా ఓటు వేయబడింది. ఈ గుర్తింపు మణిపాల్ సిగ్నా సర్వా యొక్క బలమైన వినియోగదారుల ఆకర్షణ, వినూత్న లక్షణాలు, భారత దేశం అంతటా అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సంరక్షణ అవసరాలకు ఔచిత్యాన్ని జరుపుకుంటుంది. ఉత్పత్తి ఆఫ్ ది ఇయర్ అనేది ఉత్పత్తి ఆవిష్కరణకు ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారు–ఓటు అవార్డు. ఈ గుర్తింపు ప్రొడక్ట్ ఆఫ్ ది ఇయర్ తరపున పరిశోధనా సంస్థ నీల్సన్ఐక్యూ నిర్వహించిన స్వతంత్ర వినియోగదారు సర్వే ఆధారంగా, వినియోగదారు ఉత్పత్తులు, సేవలలో అత్యుత్తమతకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ధృవీకరణగా పనిచేస్తుంది. ఈ గుర్తింపుపై వ్యాఖ్యానిస్తూ, మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ శశాంక్ చాపేకర్ మాట్లాడుతూ, "సర్వా అనేది ఒక సమగ్ర ఆరోగ్య బీమా ఆఫర్, ఇది మెట్రోలలో లేదా టైర్ 3, టైర్ 4 నగరాల్లోని ప్రతి భారతీయుడి ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. సర్వాతో, మేము స్థోమత, ప్రాప్యత, ఆవిష్కరణలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే సమగ్ర పరిష్కారాన్ని రూపొందించాము." మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సప్నా దేశాయ్ మాట్లాడుతూ, ""అందరికీ' అని అర్థం వచ్చే 'సర్వా' అనే పేరు లోతైన వినియోగదారుల అంతర్దృష్టి నుండి పుట్టింది. ప్రతి వ్యక్తి వారి ఆర్థిక లేదా ఆరోగ్య ప్రయాణంలో ఎక్కడ ఉన్నా, వారితో ప్రతిధ్వనించే ఉత్పత్తిని సృష్టించాలని మేము కోరుకున్నాము. సంవత్సరపు ఉత్పత్తిగా ఈ గుర్తింపు మాకు గర్వకారణం. సర్వా అనంత్ ప్రయోజనం, గుల్లక్ రివార్డులు, విభిన్న ప్లాన్ ఎంపికల ద్వారా వశ్యత వంటి అద్భుతమైన లక్షణాలను అందిస్తుంది, ఇది నిజంగా అందరికీ ఆరోగ్య బీమా పరిష్కారంగా మారుతుంది."

**మణిపాల్ సిగ్నా సర్వా విభిన్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి రూపొందించిన మూడు విభిన్న ప్లాన్ ఎంపికలను అందిస్తుంది:**

– మణిపాల్ సిగ్నా సర్వా ఉత్తమ్ అనంత్ ప్రయోజనంతో అనుకూలీకరించదగిన ప్లాన్ను కలిగి ఉంది, ఇది అనంతమైన కవరేజీని అందిస్తుంది, ఇది జీవితంలోని అత్యంత క్లిష్టమైన ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి వినియోగదారులకు స్వేచ్ఛను అందిస్తుంది.

– మణిపాల్ సిగ్నా సర్వా పరమ్ సున్నా వెయిటింగ్ పీరియడ్ కవరేజీని అందిస్తుంది, అన్ని ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి అదనపు మైలు వెళుతుంది, వినియోగదారులకు తక్షణ మనశ్శాంతిని అందిస్తుంది.

– మణిపాల్ సిగ్నా సర్వా ప్రథమ్ అవసరమైన ఆరోగ్య బీమా కవరేజీని అందిస్తుంది, ఇది మొదటిసారి కొనుగోలుదారులకు లేదా తీవ్రమైన అనారోగ్యాల నుండి మెరుగైన రక్షణ కోరుకునే ప్రస్తుత కస్టమర్లకు అనువైనది.

ఈ గుర్తింపు అందుబాటులో ఉన్న, సంబంధితమైన, శాశ్వత విలువను అందించడానికి రూపొందించబడిన అవసరాల ఆధారిత ఆరోగ్య బీమా పరిష్కారాలను నిర్మించడంలో మణిపాల్ సిగ్నా యొక్క అంకితభావాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

# నూతన మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ది బోల్డెస్ట్ బ్లాక్ను విడుదల చేసిన నిస్సాన్



**విజయవాడ మేజర్ న్యూస్ :** నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ ఎం ఐ పీ ఎల్), ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ను నేడు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నిస్సాన్ ఇండియా మోటార్స్ డైరెక్టర్ సౌరబ్ వత్స మాట్లాడుతూ ఇది దాని ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్యువి యొక్క అద్భుతమైన, ప్రీమియం, బ్లాక్–థీమ్ వేరియంట్. రూ. 8.30 లక్షల (ఎక్స్–షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధర కలిగిన కురో స్పెషల్ ఎడిషన్ బోల్డెస్ట్ బ్లాక్ ఫిలాసఫీ తో అత్యంత ఆకర్షణీయమైన శైలి, సువేవ్ ఇంటీరియర్ బ్లాక్ థీమ్, జపనీస్ ఇన్స్పైర్డ్ డిజైన్ సూచనలను కలిగి ఉంటుందని చెప్పారు. కొత్త నిస్సాన్ మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ ను సరసమైన రీతిలో కేవలం రూ. 11,000 చెల్లించి బుకింగ్ చేసుకోవటానికి అందుబాటులో ఉన్నాయి. కస్టమర్లు తమ వాహనాన్ని అధీకృత నిస్సాన్ మోటార్ ఇండియా డీలర్షిప్ల ద్వారా లేదా అధికారిక నిస్సాన్ మోటార్ ఇండియా వెబ్సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ నిస్సాన్ డాట్ ఇన్ ను సందర్శించడం ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చు అన్నారు. మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ దాని పేరును జపనీస్ పదం 'బ్లాక్' నుండి తీసుకుందని, ఇది అధునాతన విలాసం, జపనీస్ డిజైన్ ఖచ్చితత్వాన్ని వేడుక జరుపుకుంటుందన్నారు. ఈ స్పెషల్ ఎడిషన్ ఒక ప్రత్యేకమైన దృశ్య గుర్తింపును అందిస్తుందని, పూర్తి నల్లటి బాహ్య, లోపలి భాగాలను కలిగి ఉంటుంది. వెలుపల, లోపల ప్రీమియం, గంభీరమైన, ఆకర్షణీయమైన స్టేట్మెంట్ను చేస్తుంది. కస్టమర్ అనుభవాన్ని, సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి, మాగ్నైట్ కురో స్పెషల్ ఎడిషన్ నిస్సాన్ వెబ్సైట్లో ఫోటోరియలిస్టిక్ విజువల్స్, ఫీచర్ ఇంటరాక్షన్లు, సమగ్రమైన ప్రయాణంతో దృశ్యపరంగా ప్రభావవంతమైన 3 డీ కాన్ఫిగరేటర్ ద్వారా అందుబాటులో ఉందని చెప్పారు.

# హిమాలయ బేబీకేర్ బ్రెస్ట్ఫీడింగ్ క్యాంపెయిన్ ప్రారంభం



**ఎప్పుడైనా, ఎక్కడైనా బిడ్డకు పాలు పట్టడమే లక్ష్యం**

**500 పైగా హ్యాపీ ఫీడింగ్ రూమ్స్..**

**విజయవాడ, ఆగస్టు 6, మేజర్ న్యూస్ :** 'బేబీకేర్' ప్రోడక్ట్స్ లో భారతదేశంలో నెంబర్ వన్ 'హిమాలయ బేబీకేర్'. ఇది డాక్టర్ల సిఫార్సు చేసే బేబీకేర్ బ్రాండ్గా పేరుగాంచింది. వరల్డ్ బ్రెస్ట్ఫీడింగ్ వీక్ సందర్భంగా హిమాలయ బేబీకేర్ 'హర్మదమ్ హర్మాకేసాత్' పేరుతో సరికొత్త క్యాంపెయిన్ ప్రారంభించింది. తల్లులు తమ పిల్లలకు ఎప్పుడైనా, ఎక్కడైనా పాలు పట్టడమే ఈ క్యాంపెయిన్ లక్ష్యం. ఈ ప్రచార చిత్రంలో బహిరంగ ప్రదేశాల్లో తల్లులు శిశువుకు పాలిచ్చేటప్పుడు ఎదుర్కొనే సమస్యలను ముందుకు తెచ్చింది. ఈ సందర్భంగా హిమాలయ వెల్నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి మాట్లాడుతూ 'హిమాలయ బేబీకేర్' కేవలం ఉత్పత్తుల వరకే పరిమితం కాదని, తల్లులకు భావోద్వేగంగా, శారీరకంగా, సామాజికంగా తోడుండాలన్నదే లక్ష్యమన్నారు. ఈ ప్రచారంలో అనేకమంది తల్లులు ఎప్పుడూ చెప్పలేని భావాలకు ఒక గొంతుక ఇవ్వాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. ప్రతీ పాలిచ్చే తల్లి ధైర్యంగా, సౌకర్యంగా అలపించగలిగేలా ఉండాలన్నారు. మా 500 పైగా హ్యాపీ ఫీడింగ్ రూమ్స్ ద్వారా తల్లులు ఎక్కడ ఉన్నా.. ఆ ప్రశాంతతకు చేరువ కావాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హిమాలయ బేబీ సోప్, లోషన్, క్రీమ్ ప్యాకుల అమ్మకాలపై ప్రతి ప్యాక్ నుంచి రూ.ఐదు శుభ్రమైన పాలిచ్చే గదుల నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 5.5 మిలియన్లకు పైగా తల్లులు ఈ సౌకర్యాలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. దేశం నలుమూలలా మరింత మంది తల్లులకు ఈ సేవలు అందించాలన్నదే లక్ష్యమన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ మధ్య వరల్డ్ బ్రెస్ట్ఫీడింగ్ వీక్ సందర్భంగా హిమాలయ బేబీకేర్ డిజిటల్, సోషల్ మీడియా వేదికలలో ఈ ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రచార చిత్రం ఒక తల్లి తన ఇంట్లో ప్రశాంతంగా శిశువుకు పాలిస్తూ ఓ లాలిపాట ఆలపిస్తున్న దృశ్యంతో ప్రారంభమవుతుంది. మెట్రో స్టేషన్లు, ఎయిర్పోర్టులు, షాపింగ్ మాల్స్, బస్ స్టాప్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ఆ దృశ్యం కనిపించదు. ఇంట్లో ఉండే ఆ సౌకర్యం, ఆ ధైర్యం క్రమంగా తగ్గుతుంది. ఆత్మవిశ్వాసం సడలుతుంది. గొంతు తడబడుతుంది. భంగిమ మారుతుంది. ఇది తల్లులు అనుభవించే సాధారణ సమస్య. కొత్త ప్రదేశాలలో తమ పిల్లలకు పాలిచ్చేటప్పుడు ముగ్గురు తల్లులలో ఒకరు అసౌకర్యానికి గురవుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సురక్షిత, ప్రైవేట్ ఫీడింగ్ స్థలాల కొరత ఉంది. దీంతో పిల్లలకు సరైన పోషకాహారం అందడం లేదు. ఆ తర్వాత తల్లి ప్రశాంతమైన హిమాలయ హ్యాపీ ఫీడింగ్ రూమ్లోకి ప్రవేశించడాన్ని ఈ చిత్రం చిత్రీకరిస్తుంది. అక్కడ ఆమె భంగిమ మళ్ళీ మృదువవుతుంది. ఆమె గాత్రం తిరిగి నిశ్చలతను పొందుతుంది. ఆమె లాలిపాట మళ్ళీ ప్రశాంతతతో, ధైర్యంతో నిండిపోతుంది. గత 13 ఏళ్లలో హిమాలయ బేబీకేర్ దేశవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో పాలిచ్చే గదులను 500 పైగా ఏర్పాటు చేసింది. ఎయిర్పోర్టులు, రైల్వే స్టేషన్లు, హాస్పిటల్స్ వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో శిశువులకు పాలిచ్చే గోప్యమైన, శుభ్రమైన, సురక్షితమైన ప్రదేశాలను అందించింది. ఇవి తల్లులకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

## రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నుంచి 'మేబి' ఒరిజినల్ సాంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, బ్రాండ్ వారి ఫ్లాగ్ షిప్ మ్యూజిక్ ఐపీ, యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ వారి సహకారంలో, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ క్రింద ఒక తాజా లైన్–అప్ తో మరలా ముందుకు వచ్చింది. ఇది మెలొడీని, హిప్–హాప్ ను రంగరించే ఒక విలక్షణమైన ఫార్మాట్. పెప్పే జైసీ బాత్ నహీ, హూడీ, మొహబ్బత్, ఇమ్తిహాన్ వంటి విజయవంతమైన ట్రాక్స్ తర్వాత ఈ ప్లాట్ ఫారం ఇప్పుడు, ఈ సీజన్ లో తన మూడవ ఒరిజినల్, మేబి – అర్మాన్ మలిక్, ఇక్కాల శక్తివంతమైన కొలాబరేషన్ ను తెస్తోంది. పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ కార్తిక్ మొహీంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ తో మేము, బాలీవుడ్ మెలోడీలను, ఉర్రూతలూగించే హిప్–హాప్ బీట్లతో మేళవించి, నిజంగా లివింగ్ ఇట్ లార్జ్ అనే బ్రాండ్ ఫిలాసఫీని మరింతగా పెంపొందిస్తూ, కొత్త ఉత్కంఠభరితమైన సౌండ్ స్కేప్ తో ఈ అనుభవాన్ని మరింత పెంచేందుకు మేము సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.

## కోడూరులో, ప్రోక్లియన్ బకెట్ తగిలి ఒకరు మృతి



**కోడూరు మేజర్ న్యూస్ :** ప్రోక్లియన్ బకెట్ తగిలి ఒకరు మృతి చెందిన సంఘటన కోడూరు మండలం మందపాకల చింతకోళ్ల రహదారి పై చోటు చేసుకుంది. మందపాకల, చింత కోళ్ల ప్రధాన రహదారి నిర్మాణ పనుల భాగంగా సైడ్ మార్జిన్ పనులు చేస్తున్న ప్రొక్లైన్. అటుగా రోడ్డుపై వెళ్తున్న వ్యక్తికి ప్రొక్లైన్ బకెట్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మందపాకలకు చెందిన గాదే చలపతిరావు, (43) సంవత్సరాలు చలపతి రావు వెంటనే అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కోడూరు ఎస్సై కే చాణుక్య,వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల కారణాలను స్వీకరిస్తున్నారు. మందపాకల– చింత కోళ్ల ప్రధాన రహదారి నిర్మాణ పనుల భాగంగా సైడ్ మార్జిన్ పనులు చేస్తున్న ప్రోక్లియన్ బకెట్ తగిలి అటుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మందపాకల గ్రామానికి చెందిన గాదే చలపతిరావు(43) అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.

## బాబురావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు వర్ల, వెనిగండ్ల, రావి తదితరులు



**పామర్రు ఆగస్టు 6 మేజర్ న్యూస్:** బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో బుధవారం జరిగిన ముళ్ళపూడి బాబూరావు పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబురావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మురళీకృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల ఆగస్ట్ 6 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో ఉప్పల మురళీకృష్ణ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. మురళీకృష్ణ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మ హుండీ ఆదాయం రూ.17,75,841లు

**బంగారం 27 గ్రాములు, వెండి 1 కిలో 206 గ్రాములు**



**గుడ్లవల్లేరు ఆగస్టు 06 మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామము లో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను మంగళవారం ఉదయం 9.00 గం లకు అరుణ, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1, భోగిరెడ్డిపల్లి గ్రూప్ వారు సూపర్వైజర్, మచిలీపట్నం వారి పరివేక్షణ లో శ్రీ అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 41 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.16,16,601/-లు, చిల్లర ద్వారా రూ.1,59,240-00/-లు వెరసి మొత్తము రూ.17,75,841/-లు, అమ్మవారికి బంగారం అక్షరాల 27 గ్రాములు, వెండి 1 కేజీ 206 గ్రాముల వచ్చియున్నది. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మచిలీపట్నం, ఉయ్యూరు, వేమవరం సేవా సమితి, వేమవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించిన ఛైర్మన్లు రావి, గురుమూర్తి**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి లు బుధవారం శ్రీకొండలమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదములు అందజేయడం జరిగినది.

## ఐదు జిల్లాల వైసీపీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల



**గుడివాడ నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకుల అభినందనల వెల్లువ**

**గుడ్లవల్లేరు ఆగస్టు 06 మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికకు వైఎస్సార్ సీపీ సముచిత స్థానం కల్పించిందంటూ గుడివాడ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఐదు జిల్లాలకు వైఎస్సార్ సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉప్పాల హారికను వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నియమించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హారిక నియామకంపై ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పార్టీ నియోజకవర్గ నాయకుడు పాలేటి చంటి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటప్రోలు నాగు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు శాయన రవి, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పడమట సుజాత, మండల పార్టీ యువజన అధ్యక్షుడు గుదే రవి, పార్టీ ప్రముఖులు పెన్నేరు ప్రభాకరరావు, శేషం గోపి, బలుసు జితేంద్ర అభినందనలు తెలిపారు. పార్టీకి ఆమె మరిన్ని సేవలను అందించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## నారాయణపురంలో తల్లిపాల విశిష్టత పై అవగాహన



**పమిడిముక్కల ఆగస్టు 6 మేజర్ న్యూస్ :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నారాయణపురం లోని అంగన్ వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కరీమున్నీసా పాల్గొని తల్లులకు పలు సూచనలు అందించారు. గర్భిణీ స్త్రీలు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను అందించడం అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే కనీసం ఆరు నెలల పాటు బిడ్డలకు తల్లిపాలు అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండే అవకాశం కలుగుతుందన్నారు. ఈ విషయాలను గమనించి తల్లులు తగు జాగ్రత్తలు తీసుకొని బిడ్డలను ఆరోగ్యకరంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్త వీరకుమారి, సిబ్బంది, పలువురు గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

## ఏడుకొండలు భౌతిక కాయానికి నివాళి



**పమిడిముక్కల ఆగస్టు 6 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మద్రివాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రాజులపాటి ఏడుకొండలు మరణించగా బుధవారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హిందువులకు అత్యంత పవిత్రమైన శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సౌభాగ్య ప్రదాయిని వరలక్ష్మి వ్రతం ప్రతి ఇంట నిర్వహించుకోవడం ఆనవాయితీ. శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతంగా ఆచరిస్తారు. అష్టైశ్వర్యాలు ప్రసాదించే విశిష్టమైన వ్రతం వరలక్ష్మీ వ్రతం స్త్రీలు ఆచరిస్తే విద్య, కీర్తి, శాంతి, ఆనందం ఇలా సమస్త ఐశ్వర్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. అష్టలక్ష్మి స్వరూపమైన వరలక్ష్మి పూజ ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో విశేషంగా చేస్తారు. అష్ట ఐశ్వర్యాలకు ప్రతీక అయినా వరలక్ష్మీ వ్రత విధానం ఎంతో విశిష్టమైనది అనాదిగా ఆచరిస్తున్నది శ్రావణమాసంలో వచ్చే ముఖ్యమైన పర్వదినము పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం శ్రీ మహాలక్ష్మి నీ వరలక్ష్మీ పేరుతో అర్పించడం సాంప్రదాయం.

**అష్టలక్ష్మి అవతారాలు...** సంతాన లక్ష్మి, ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, గజలక్ష్మి, వరలక్ష్మి వ్రతం ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి ఇంటిలోని పూజ మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకొని ఈ మండపం పైన బియ్యపు పిండితో ఇష్టమని ముగ్గుగా ఏసి కలశం ఏర్పాటు చేసుకొని అమ్మవారి చిత్రపటం లేదా విగ్రహానికి చీర పుష్పాలు ఆభరణాలతో అలంకరించి పూజా సామాగ్రిని సిద్ధం చేసుకుని తోరణాలు కూడా సిద్ధం చేసుకోవాలి ఈ వ్రతానికి కావాల్సిన వస్తువులు పసుపు కుంకుమ ముత్తయిదులుకు వాయినం ఇచ్చేందుకు అవసరమైన వస్తువులుఎర్రని రవికి వస్త్రం గ్రంథం పూలు పండ్లు ఆకులు వక్కలు తోరణ దారం టెంకాయలు దీపపు కుందులు పంచ హారతి అమ్మవారికి ఇచ్చేందుకు ఐదువత్తుల దీపారాధన నెయ్యి కర్పూరం అగరవత్తులు శనగలు ఇలా అన్ని సిద్ధం చేసుకుని తెల్లని దారం 5 లేక 9 పోగులు తీసుకుని దానికి పసుపు రాసుకొని ఆధారానికి ఐదు లేక తొమ్మిది పూలను కట్టి ముడులు వేసుకొని పీఠం వద్ద ఉంచి పుష్పాలు పసుపు కుంకుమ్ అక్షింతలతో పూ జించాలి దీనికి ముందుగా గణపతిని పూజించి కలశ పూజ ధ్యాన ఆవాహన చూడఅపచారాలతో శ్రీ వరలక్ష్మి దేవికి అష్టోత్తర శతనామవలి పఠించి, అర్పించి దూప, దీప నైవేద్యాలు సమర్పించాలి. అనంతరం శ్రీ వరలక్ష్మి వ్రతం కథను చదువుకొని ముత్తైదులకు తాంబూలాలు ఇచ్చి తీర్థప్రసాదాలు, అమ్మవారి నైవేద్యాన్ని ప్రసాదంగా భావించి ఆరగించి రాత్రి భోజనం మానడంతో వ్రత విధానం పూర్తి అవుతుంది. అన్ని వైష్ణవ ఆలయాలలో అమ్మవార్లకు విశేష కుంకుమార్చనలు జరుగుతాయి. ధన,కనుక, వస్తు వాహనదులకు సమృద్ధికి మూలదేవత వరలక్ష్మి దేవి చారుమతి అనే ఆమెకు కలలో మహాలక్ష్మి ఉపదేశించిన ఈ వ్రతాన్ని ముత్తయిదులు ఆచరించి శుభ సౌఖ్య సంపదలను పొందుతారు వరలక్ష్మి దేవి ప్రీతికరమైన పుష్పాలను అర్చనలకు ఉపయోగిస్తారు.

**ఈ వ్రతం ధనం కోసం కాకూడదు**

నోములు వ్రతాలు హిందూ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం స్త్రీలలో ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తాయి నోములు వ్రతాలు పేరిట ఉదయాన్నే లేవడం గృహాలలోను పరిచిన ప్రాంతాలలోనూ శుభ్రపరుచుకోవడం ఇరుగుపొరుగు వారితో కలిసి ఉండటం సహబంతి భోజనాలు చేయడం మన సంపదను ఇతరులతో పంచుకోవడం మంచిది పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు ఎవరైతే వరలక్ష్మి దేవిని భక్తిశ్రద్ధలతో సేవిస్తారో వారి కోరికలు నెరవేస్తారు అని చెప్పింది ఈ విషయాన్ని చారుమతి అందరికీ చెప్పడంతో దీన్నిబట్టి ఆమెలో ఎటువంటి స్వార్థం లేదని పరోపకారం ఉందని తెలుస్తుంది. స్త్రీలు దాని గ్రహించి నిజ జీవితంలో ఆచరించాలి అప్పుడే వారికి సంఘానికి, మేలు జరుగుతుందని పండితులు వివరించారు.

## గొట్టుముక్కల గ్రామంలో శరవేగంగా పారిశుధ్య పనులు





**కంచికచర్ల ఆగస్టు 6 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో పారిశుధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గ్రామంలోని అంతర్గత రోడ్లు ప్రధాన రహదారికి ఇరుపక్కల డ్రైనేజీ పూడిక ప్రోక్లేన్ సహాయంతో తీయిస్తున్నారు. ప్రధాన సెంటర్లో నివాస గృహాల వద్ద ఉన్న పిచ్చి మొక్కలు,గడ్డి దట్టంగా ఉండటంతో గడ్డి మందును పిచికారి చేశారు. వీధుల వెంట పేరుకుపోయిన చెత్తా చెదారం ట్రాక్టర్ల సహాయంతో తొలగిస్తున్నారు.ఈ సందర్భంగా కార్యదర్శి సిహెచ్ వనిత మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామస్తులు గృహాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంటు రోగాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. గ్రామస్తులు వారి వారి ఇళ్ల ముందు మురుగు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. సమస్యలు ఏ మైనా ఉన్నట్లయితే పంచాయతీ కార్యాలయంలో తెలియ జేయాలన్నారు. గ్రామ సర్పంచ్ టి రాజకుమార్ ఉప సర్పంచ్ అమర్నాథ్ నేతృత్వంలో గ్రామంలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## అధికారంలోకి వచ్చిన 14 నెలలలోనే హామీలను నెరవేర్చాం



**పమిడిముక్కల ఆగస్టు 6 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమం అంటే ఏమిటో ప్రజలు మర్చిపోయారని ఎద్దేవా చేశారు. కానీ నాటి పాలకులు నేడు గ్రామాల్లో తిరుగుతూ లేనిపోని కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే పనులు చేస్తున్నారని విమర్శించారు. అటువంటి నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తాము చేస్తున్న అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పలు పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం, పించన్లు పెంపు, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు విజయవంతంగా అందించామన్నారు. అలాగే ఈ నెల 15వ తేదీ నుండి మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి కూడా పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. అలాగే తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతులకు సకాలంలో సాగునీరు అందించామని, అంతే కాకుండా ఎరువులు అందించేందుకు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నామన్నారు. కొందరు రైతులు యూరియా దొరకదేమోనని ఎక్కువగా తీసుకొని నిల్వ చేస్తున్నారని, ఈ కారణంగానే కొంత కొరత ఏర్పడిన మాట వాస్తవం అన్నారు. ఎవరు ఆ విధంగా చేయకుండా మిగిలిన రైతులకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా పామర్రు నియోజకవర్గానికి యూరియా, కాంప్లెక్స్ చెరువులు పెద్ద మొత్తంలో వచ్చాయని రైతులు ఎవరు దిగాలు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఈ పథకాలను వివరించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేశారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కొల్లిపర బాబి, సాయి దత్తు, వెంకటేశ్వరరావు, బాబురావు, జగదీష్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితుల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ మద్దతు





**పెదపారుపూడి ఆగస్టు 6 మేజర్ న్యూస్ :** దళితుల హక్కులను పరిరక్షించడంలో ఎల్లప్పుడు తన మద్దతు వారికి ఉంటుందని తమరు మాజీ శాసనసభ్యులు కైలా అనిల్ కుమార్ పేర్కొన్నారు మండల పరిధిలోని నాగాపురం గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సభకు హాజరైన ఆయన వారికి తన మద్దతును ప్రకటించారు. ఈ గ్రామంలో పేదలకు జీవన భృతి కల్పించాలనే లక్ష్యంతో ఇంటర్వ్యూలు నిర్వహించి 21 మందిని 1982లో అప్పటి కలెక్టర్ ఏవీఎస్ రెడ్డి ఎంపిక చేశారని తెలిపారు. వీరందరితో ఫిషర్ మెన్ సొసైటీని ఏర్పాటు చేసి వారికి రీ సర్వే నెంబర్ 889/2 లో 11.50 ఎకరాల భూమిలో చేపల చెరువు తవ్వుకోమని సూచించారన్నారు. ఈ భూమి గ్రామ కంఠం భూమి అని తెలిపారు. అయితే గ్రామానికి చెందిన కృష్ణారావు అనే రైతు అప్పటినుండి ఈ భూమి తనదేనని కోర్టులకు వెళుతూ పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. గతంలో కృష్ణారావు గుడివాడ కోర్టుకు వెళితే భూమికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని కేసును డిస్మిస్ చేసిందన్నారు. అనంతరం హైకోర్టుకు వెళితే ఆయనకు పొలం చూపించమని రెవిన్యూ వారికి హైకోర్టు సూచించింది తప్ప పేద ప్రజల పొలం తీసుకోమని చెప్పలేదన్నారు. రెవెన్యూ శాఖను సర్వే చేయమంటే అవగాహన లోపమో, లేక ఎవరైనా తప్పు దోవ పట్టించారో తెలియదు కానీ తప్పుగా సర్వే చేశారన్నారు. ఫిషర్ మెన్ సొసైటీ లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదన్నారు. ఫిషర్ మెన్ సొసైటీ సభ్యులపై పోలీసులు దౌర్జన్యం చేయటం సరికాదన్నారు. స్థానిక ఎస్సై తన పద్ధతి మార్చుకోవాలని లేదంటే ఆయనపై చర్యలకు ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా అనిల్ కుమార్ హెచ్చరించారు. తొలుత ఇది రాజకీయ సభ కాదు, రాజకీయం చేయవద్దని సూచించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కూడా పేదలకు అన్యాయం చేయకుండా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పెదపారుపూడి ఎస్సై మనసు మార్చుకోవాలని హితవు పలికారు. కోర్టు ధిక్కారం కేసు వేస్తే తహసీల్దార్, ఎస్ఐ ఉద్యోగాలు పోతాయన్నారు. ప్రజలపై పోలీసులు దౌర్జన్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తన ప్రాణం ఉన్నంత వరకు పేదల పక్షాన పోరాడుతానన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఇప్పుడు ప్రభుత్వం కూడా పేద ప్రజలకి ఇచ్చి న్యాయం చేయాలన్నారు. ఈ విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి రీసర్వే చేయాలని కోరుతామన్నారు. హైకోర్టు కృష్ణారావుకి ఇవ్వాలని సూచించిన భూమి ఫిషర్ మెన్ సొసైటీ కి చెందిన భూమిని కాదన్నారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వీరికి న్యాయం చేస్తే సంతోషిస్తానని అనిల్ కుమార్ పేర్కొన్నారు.



## పేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీలకు ఇవ్వాలి

**జగ్గయ్యపేట ఆగష్టు 6 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ పదవి విషయంలో ఎస్సీ మహిళలకు చెందిన పదవిని ఎస్సీ వారికి కాకుండా అగ్రవర్ణాలకి కూడా పెట్టడం ఎంతవరకు సమంజసం అని వైసీపీ నాయకులు మీడియా ద్వారా ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయాల్లో నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం దొరకట్లేదని ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ తీసుకువచ్చినారు అన్నారు.దానిలో భాగంగా 2019 -2024 మధ్య జగ్గయ్యపేట బీసీ అయినా నేపథ్యంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎస్సీ మహిళలకు రిజర్వు అవ్వగా దానిని ఎస్సీల్ని కాదని తుంగలో తొక్కి అగ్రవర్ణాలకి కట్టబెట్టాలి అని చూడడం దారుణమని, మండిపడ్డారు.ఎస్సీలు అంటే మీకు ఎందుకు అంత చులకన అని ప్రశ్నించారు, ఈ పదవి విషయంలో కూటమి ప్రభుత్వం ఏదైతే రిజర్వ్ అయిన ఎస్సీ మహిళలకు స్థానం కల్పించవలసిందిగా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ద్వారా డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో మా ఎస్సీ సోదరులందరూ కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా నియోజకవర్గ మండల, పట్టణ ఎస్సీ సెల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వయోజనులకు విద్య నేర్పామనే తృప్తి కలిగేలా పని చేయండి



పెదపారుపూడి ఆగస్టు 6 మేజర్ న్యూస్: పదిమంది వయోజనులకు విద్య నేర్పగలిగామన్న తృప్తి కలిగేలా ప్రతి వాలంటీరు చిత్త శుద్ధితో పనిచేయాలని పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ పేర్కొన్నారు. అక్షర ఆంధ్ర ఉల్లాస్ (సమాజం లో అందరికీ జీవితకాల అభ్యాసనం యొక్క అవగాహన) ఫేజ్ 2 కార్యక్రమంలో భాగంగా మండలంలో తొలిదశలో గుర్తించబడిన 40 మంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వాలంటీర్లకు, 90 మంది వెలుగు వాలంటీర్లకు బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రం లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వాలంటీర్లు పూర్తి సేవాభావంతో ఉండాలని, వందరోజులలో ఇవ్వబడిన సిలబస్ మేరకు వయోజనులకు విద్యను అందించవలసి ఉందన్నారు. వాలంటీర్లు ఓర్పుగా, నేర్పుగా వ్యవహరించి ఫలితాలు రాబట్టాలని సూచించారు. వెలుగు ఏపీఎం మహంకాళిరావు శిక్షకునిగా వ్యవహరించి వాలంటీర్లకు అవగాహన కల్పించిన ఈ కార్యక్రమాలలో మండల విద్యా శాఖాధికారి-2 సురేష్, ఏపీవో పొట్లూరి రాంప్రసాద్, ఐసిడిఎస్ పర్యవేక్షకులు శివ నాగమణి, అరుణ కుమారి, చిన పారుపూడి డిజిటల్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రంగారావు, అశోక్, వెలుగు సీసీ లు రత్నకుమారి, నాగమణి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అవినీతి అక్రమాలపై పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు





**జగ్గయ్యపేట ఆగష్టు 6 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ అటు కేంద్ర ప్రభుత్వం ద్వారా నెలవారి జీతంతో పాటు కేంద్ర ప్రభుత్వ అలెవెన్స్ లను పొందుతూ దారిద్ర రేఖకు దిగువన ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వానికి తప్పుడు నివేదికలను ఇచ్చి తెల్ల రేషన్ కార్డు తమ కుటుంబ సభ్యుల పేరు మీద పొంది ఇటు ప్రభుత్వాన్ని మోసగిస్తూ తన తల్లి పేరున నెలవారి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతూ ప్రభుత్వాన్ని మోసగిస్తున్న పోస్ట్మాన్ పోతురాజు వీర వసంతరావు పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన జి విజయ రాజు పి జి ఆర్ స్ లో చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పత్రికాము ఖంగా తెలిపారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ పోస్ట్ మ్యాన్ గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తమ కుటుంబ సభ్యుల పేరు మీద ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా తెల్ల రేషన్ కార్డు పొంది దాని ఆధారంగా ప్రతినెల ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను, గ్రామీణ ఉపాధి హామీ పథకం లో స్థానిక అధికారులను మభ్యపెట్టి ఉపాధి హామీ నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా వారి తల్లి పేరు నా నెలవారి పెన్షన్ కూడా పొందటం ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధమని దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయరాజు కోరారు. అలాగే పోస్ట్మా న్ పోతురాజు వీర వసంతరావు పై అనేక ఫిర్యాదులు విచారణలో ఉన్నప్పటికీ అతను తీరులో మార్పు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ విధంగా పోస్ట్మాన్ గా విధులు నిర్వహిస్తూ ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసగిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్, నిత్యవసర సరుకులు, ఉపాధి హామీ నిధులను దుర్వినియగం చేస్తున్న పి. వీర వసంతరావు పై అతనికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిధులను రికవరీ చేసి అతనిపై క్రిమినల్ కేసులు పెట్టాలని జి విజయరాజు కోరారు.

## ఏపీటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా కిషోర్‌బాబు, మాణిక్యాలరావు



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మొవ్వ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా బి. కిషోర్ బాబు, బి. మాణిక్యాలరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో జరిగిన ఏపీటీఎఫ్ మొవ్వ మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం. డి ఇంతియాజ్, బి నాగమల్లేశ్వరరావు, జే.కవిత జి. శ్రీనివాసరావు, కార్యదర్శు లుగా ఎల్. శ్రీనివాసరావు, ఆర్. భార్గవి, జి. జ్యోతి జిల్లా కౌన్సిలర్లుగా ఎస్. ఎస్. నెహ్రూ కే.ఎన్. నాగ సోమే శ్వరమ్మ జి. రోహిణి కుమార్ జి. లావణ్య పి. నాంచారయ్య ఎస్.కె. కరీము న్నీసా, టి. భగత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యనట్లు నూతన ప్రధాన కార్య దర్శిగా ఎన్నికైన బి. మాణిక్యాలరావు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ.వి. రామారావు సమక్షంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్రహ్మ ణ్యం, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ లు పరిశీలకులుగా వ్యవహరించారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ శ్రీకాకుళం సెక్టార్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరి అన్నారు. ఘంట సాల మండలం చినకళ్లేపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గర్భవతులకు, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాలు పట్ల అవగాహన నిర్వహించారు. గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారం ఆరోగ్యపరీక్షలు గురించి అవగాహనా కల్పించారు. పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టడం, 6 నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు పట్టాలన్నారు. తలిపాలు పట్టడం వలన బిడ్డ శారీరకంగా, మానసికంగా మంచిగా ఎదుగుతాడు తెలిపారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు టిహెచ్ఆర్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుత్తికొండ రామారావు, ఏఎన్ఎం బి.కుసుమ కుమారి, జిఎంఎస్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్.సునీత, సిహెచ్.జీవమణి, ఆశా వర్కర్లు కె.ఝాన్సీరాణి, కె.దేవేంద్ర, తల్లులు పాల్గొన్నారు.

## భూములకు సాగునీరందించడంలో కూటమి విఫలం

### వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము ధ్వజం



**బంటుమిల్లి మేజర్ న్యుస్ :** రిజర్వాయులలో అవసరమైన నీరు అందు బాటులో ఉన్న పంట పంట భూములకు సాగునీరు అందించడంలో కూటమి ప్రభుత్వ విఫలమైందని పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ ఉప్పల రాము ఆరోపించారు. పెడన నియోజవర్గంలో బంటుమిల్లి, కృతివెన్ను మండలాల పంట భూములలో సాగుచేస్తున్న వరిపైరును కాపాడా లని బుధవారం మల్లేశ్వరం జలవనరుల శాఖ కార్యాలయం వద్ద ఏఈ కు ఉప్పల రాము వినతిపత్రం అందించారు. 900 క్యూసెక్కుల ప్రవాహం నిల కడగా ఉండి మల్లేశ్వరం బ్రిడ్జి వద్ద 5 అడుగుల మేర నీరు ఉంటేనే కృత్తివె న్ను మండల రైతులకు పూర్తి స్థాయిలో అందిచడం సాధ్యమవుతుందని అన్నారు.కానీ మల్లేశ్వరం బ్రిడ్జి వద్ద కేవలం 3 అడుగుల నీరు మాత్రమె పారుదల ఉండటం వలన వరి పోలములలోనికి నీరు అందడం లేదన్నారు. అనంతరం బంటుమిల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద యూరియా కొరతపై తాహసిల్దార్ పూర్ణచంద్రరావుకు వినతి పత్రం అందించారు. అనంతరం రాము మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు. రైతులకు న్యాయం చేయకపోతే మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చినబాబు జడ్పిటిసి వెంకట రమణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్లో ఉన్న బ్రాండ్ ఫ్యాషన్ ఫ్యాక్టరీ షో రూమ్ ను, రామరాజ్ కాటన్ లెనిన్ షో రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగల కృష్ణ తులసమ్మ నేత్ర దానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పంచాయతీ పరిధిలోని బందలాయిచెరువు గ్రామానికి చెందిన తుంగల కృష్ణ తులసమ్మ(86) వృద్ధాప్యం తో మంగళవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న సుదర్శి మానవతా సేవా సంస్థ అభ్యర్థన మేరకు ఆవిడ నేత్రాలు ఇంకో ఇద్దరుకి చూపును అందిస్తుందని భావించిన కుమారులు తుంగల దశరద రాంబాబు, పూర్ణ చంద్రరావు, లంకేశ్వరావు, తాండవ కృష్ణలు స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకు రావడంతో బుధవారం నేత్ర దానం జరిగింది. కృష్ణ తులసమ్మ భర్త వెంకటేశ్వరావు కళ్ళు కూడా గతంలో దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి మహేష్ నేత్రాలు సేకరిచగా సుదర్శి మానవతా సేవా సంస్థ నుంచి 240వ నేత్రదానం అని సంస్థ వారు తెలిపారు.

## నూతన దంపతులకు విక్కుర్తి ఆశీస్సులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వీరరాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు నూతన దంపతులను బుధవారం కలిసి ఆశీర్వదించారు. ఇటీవల అవనిగడ్డకు చెందిన బండే గోపాలస్వామి,శ్రీ లక్ష్మీ దంపతుల కుమారుడు ప్రణయ్ సాయి సుభాష్ హైదరాబాద్ లోని భాగ్యనగర్ కు చెందిన పిల్లా వెంకట శివ ప్రసాద్, శ్రీలత దంపతుల కుమార్తె దివ్య సాయి లక్ష్మి తేజస్వి లకు హైదరాబాదులో వివాహం జరిగింది. అవనిగడ్డలోని గోపాలస్వామి స్వగృహంలో నూతన దంపతులను విక్కుర్తి శ్రీనివాస్ ఆశీర్వదించారు.

## కవయిత్రి భానుమతి మృతికి సంతాపం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అచ్చ తెలుగు అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ సతీమణి, కవయిత్రి, విదుషీమణి,శ్రీమతి భానుమతి మృతి పట్ల వర్ధమాన రచయితలు దీవి ఝాన్సీ, సింహాద్రి పద్మ, ప్రముఖ కవి నల్లూరి లక్ష్మీనారాయణ భట్టాచార్యులు బుధవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనేక అవధానాలు భువన విజయం కార్యక్రమాలలో ఆమె ఎంతో ఉత్సాహంగా పాల్గొనే వారని వారు గుర్తు చేశారు ఆమెకు నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఈ బుక్లెట్లు పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైమరీ స్కూల్స్, అప్‌ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ లో ఈ విద్యా సంవత్సరం నుంచి ఫార్మేటివ్ అసెస్మెంట్లు సమ్మేటివ్ అసెస్మెంట్లు పరీక్షలు పేపర్లపై కాకుండా ప్రత్యేకంగా ముద్రించిన ఈ–బుక్లెట్లలో నిర్వహించాల్సి ఉంటుందని మండల విద్యాశాఖ అధికారులు శివ శంకర రావు, పిచ్చయ్యలుతెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూఈ కొత్త విధానానికి అనుగుణంగా దాదాపు 90% ఈ–బుక్లెట్లు ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపిణీ పూర్తయ్యిందని మిగిలిన వాటిని త్వరలో పంపించనున్నామని వెల్లడించారు. ఈ చర్యతో విద్యార్థులపై పరీక్షల భారం తగ్గుతూ, సమీకృతంగా ఫలితాల విశ్లేషణ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు..

## పిఎసిఎస్ అధ్యక్షులుగా బెజవాడ శంకర్



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామ సహకార సంఘం అధ్యక్షులుగా బెజవాడ శంకర్ నియమించబడ్డారు. పిఏసిఎస్ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఎంపీ కేసినేని శివనాథ్ ( చిన్ని), తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావుకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలి





**గన్నవరం/బాపులపాడు, ఆగస్టు 06, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం గన్నవరం మండలంలో పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన తన సిబ్బందితో ఉదయాన్నే నియోజకవర్గంలోని గన్నవరం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, దావాజీ గూడెంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, గన్నవరం ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం, అదేవిధంగా కళాశాల బాలికల వసతిగృహం, దావాజీ గూడెం సాంఘిక సంక్షేమ బాలికల మోడల్ వసతి గృహాలు సందర్శించి భోజన వసతులను పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన వసతి గృహాల్లో ఉంటున్న బాల బాలికలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న భోజన వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూచించిన అల్పాహారంలో మార్పులు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహాల్లో వార్డెన్ల పనితీరు బాగుందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకము, అంగన్వాడీ వ్యవస్థ, సంక్షేమ వసతి గృహాలు, పీఎం మాతృ వందనం పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మొదటి డెలివరీకి రూ. 5 వేలు, రెండవ డెలివరీకి ఆడపిల్ల అయితే రూ. 6 వేలు ఇచ్చే పథకాలను ప్రధానంగా ఫుడ్ కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు.

గతంలో వసతి గృహాల్లో చాలా మంది విద్యార్థులు కొన్ని ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఎక్కువగా వసతి గృహాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం సమస్యలు ఒక్కటి తర్వాత ఒకటి పరిష్కారం అవుతున్నాయని, వసతి గృహాలు నిర్వహిస్తున్న వార్డెన్ లకు ప్రభుత్వం నుంచి రెమ్యూనరేషన్ కూడా గతంలో కంటే ఇప్పుడు కొంచెం పెరిగిందన్నారు. ప్రభుత్వం నుండి ఒక విద్యార్థికి నెలకు రూ. 14 వందలు వస్తున్నాయని, అదేవిధంగా ఇంటర్మీడియట్ కంటే పై చదువులు చదువుతున్న విద్యార్థులకు రూ. 16 వందలు వస్తున్నాయని తెలిపారు. వారంలో మూడు రోజులు చికెన్, ఆరు రోజులు గుడ్డు భోజనంలో విద్యార్థులకు అందించడం జరుగుతుందని, అదేవిధంగా సాయంత్రం స్నాక్స్, ఉదయం పాలు, రాత్రి ఫ్రూట్స్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోజుకు ఒక్కో విద్యార్థికి దాదాపు రూ.47 ప్రభుత్వం కేటాయించిన డబ్బులలో మెనూ అడ్జస్ట్ కాక వార్డెన్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసతి గృహాల్లోని విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో ఖర్చు చేస్తున్నాయని, బాగా చదువుకోవాలని సూచిస్తూ, ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని వారికి ఉద్బోధించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ షాహిద్ బాబు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, డీఈవో పీవీజే రామారావు, వివిధ వసతి గృహాల అధికారులు మొవ్వల ఇశ్రాయేలు ప్రకాష్, శోభ, జేవియన్ లక్ష్మి, డి ధనలక్ష్మి తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

**బాపులపాడు మండలంలో అంగన్వాడి కేంద్రాలు, రేషన్ షాప్ తనిఖీ చేసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్..**

గన్నవరం పర్యటన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో టంకాల కళావతి నిర్వహిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీ కేంద్రం రేషన్ షాపును సందర్శించి తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, అందిస్తున్న సరుకులు పరిశీలించారు. షాపు పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయని, వారిలో వృద్ధులు ఎంతమంది వారికి రేషన్ హోమ్ డెలివరీ చేస్తున్నారా అని ఆమెను ఆరా తీశారు. తన పరిధిలో 463 కార్డులు ఉన్నాయని, వృద్ధులకు క్రమం తప్పకుండా ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఆమె చైర్మన్ కు వివరించారు.

అనంతరం ఆయన మండలంలోని పెరికీడు, కానుమోలు గ్రామాలలోని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను సందర్శించారు. అక్కడ ఆయన పిల్లల హాజరు రిజిస్టర్లు, గర్భిణి, బాలింతల పోషకాహార తదితర రికార్డులు, స్టాకు క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. పిల్లల కోసం వండిన ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ నుండి ఆయన కానుమోలులోని నూకల వీర రాఘవయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుని అక్కడ పదో తరగతి విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం పథకం పై ముఖాముఖి మాట్లాడారు. భోజనం నాణ్యతపై ఆయన విద్యార్థులను ఆరా తీయగా రుచిగానే ఉంటుందని, గుడ్లు, చికెన్ పెడుతున్నారని తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఐరన్, పోలిక్ యాసిడ్, బి 12 తదితర విటమిన్లతో కూడిన బియ్యాన్ని పాఠశాలకు సరఫరా చేయడం జరుగుతుందని సంతృప్తిగా భుజించాలని సూచించారు. ఇంటి వద్ద కూడా ఆ బియ్యాన్ని వండినప్పుడు గంజిని వంచకుండా అన్నాన్ని ఇగుర పెట్టాలని వారి తల్లిదండ్రులకు తెలియ చెప్పాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డీఈఓ పీవీజే రామారావు, సూపర్వైజర్ కే శాంతి శిరీష, సిడిపిఓ మంగమ్మ, అంగనవాడి కార్యకర్తలు జి రజినీ, వాణీ కుమారి తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

## రైతు సమస్యలపై పోరాటానికి సిద్ధం అంటున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



**కోడూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పర్యటించారు. సాగు భూములకు సాగునీరు లేక ఎరువులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. సాగునీరు లేక వరుణ దేవుడు కరుణించక సాగు భూములు ఎడారిగా మారుతున్నాయి. కోడూరు మండల పరిధిలోని ఈస్ట్ ఛానల్ పరిధిలోని 11వ నెంబర్ సౌత్ ఛానల్ పరిధిలోని నారే పాలెం, సాలెం పాలెం, వేణుగోపాలపురం, గ్రామ పరిధిలో సాగునీరు లేక వరి సాగుభూములు బిడు భూములుగా మారుతున్నాయి. ఉల్లిపాలెం గ్రామ పరిధిలోని నీరు లేక ఎండిపోతున్న ఆకు మడులను మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు. ఉల్లిపాలెం సమీపంలోని లింగన్న కొడుకు ఉన్న అవుట్ ఫాల్స్ క్లూఈజ్ గేట్లను స్థానిక వైసిపి నాయకులతో కలిసి రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అనే సామెతగా కూటమి ప్రభుత్వం పరిపాలన ఉందని ఆయన దివ్యపట్టారు రైతాంగం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో కరపత్రాల పంపిణీ



**నందిగామ, ఆగస్టు 6, మేజర్ న్యూస్:** మండలంలోని సోమ వారం గ్రామంలో బుధవారం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం తో కలిసి ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా, తంగిరాల సౌమ్య గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో సమావేశమై, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె హామీ ఇచ్చారు. నెట్టెం రఘురాం ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం యొక్క సుపరిపాలన లక్ష్యాలను ప్రజలకు చేరవేయడం, వారి నమ్మకాన్ని బలోపేతం చేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతించారు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి, గ్రామ సర్పంచులు, కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువుల యజమానులతో సమావేశం నిర్వహించిన డీఎస్పీ సీ హెచ్ రాజా



మచిలీపట్నం మేజర్ న్యూస్ : బందరు సబ్ డివిజన్ పరిధిలో రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు బందరు డి.ఎస్.పి రాజా తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లపై సంచరించే పశువుల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించేందుకు, పశువుల యజమానులతో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దుర్గాప్రసాద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కోస్తా మురళీకృష్ణ ఇతర ప్రముఖులు పశువుల యజమానులు పాల్గొన్నారు.డిఎస్పీ మాట్లాడుతూ రహదారులపై పశువులు స్వేచ్ఛగా తిరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. పశువులను నియంత్రణలో ఉంచడం ప్రతి యజమాని బాధ్యత అని, ఇందుకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని తెలిపారు. అలాగే రహదారులపై పశువులు తిరగకుండా ఉండేందుకు సహకరించాలని, పోలీసులకు సహకారం అందించాలన్నారు. ప్రజల ప్రాణాలతో పాటు వారి స్వంత ఆస్తులకూ రక్షణ కల్పించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముందుగా పశువుల యజమానులు వారి యొక్క పశువులను జాగ్రత్తగా వారి యొక్క స్థలాలలో కట్టుకునేలాగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అలా కాకుండా ఎవరైనా నిర్దాక్షిణ్యంగా పశువులను విడిచితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో పలువురు పశువుల యజమానులు తమ వంతు బాధ్యతగా పోలీసులు సూచించిన మార్గదర్శకాలను పాటిస్తామని హామీ ఇచ్చారు.

# మెగా ఆర్ఐఎస్ఎ-విశాఖపట్నంలో అవగాహన సెమినార్ 'స్మార్ట్ పెట్టుబడి

**విజయవాడ మేజర్ న్యూస్ :** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ఆఫ్ ఇండియా మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2, టైర్-3నగరాల్లో పెట్టుబడిదారుల విద్య, అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారులసెమినార్ల'ను ఆవిష్కరించింది. ఈ సెమినార్లు, పెట్టుబడిదారులకు సురక్షితమైన, బాధ్యతాయుతపెట్టుబడుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, సెక్యూరిటీల మార్కెట్లో కొత్తగా ప్రవేశించేవారికి సరికొత్త దిశను చూపిస్తాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పెట్టుబడిదారులకూ సమగ్రసమాచారాన్ని అందించి, అవగాహనతో కూడిన పెట్టుబడుల వైపు ప్రోత్సహించడమే ఈ ప్రయత్నం యొక్కముఖ్య ఉద్దేశ్యం.

సెబీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడంలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో 'మెగా ఆర్ఐఎస్ఎ (ప్రాంతీయ పెట్టుబడిదారులఅవగాహన సెమినార్) కూడా ఒకటి. సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్-ఇన్వెస్టర్ అవేర్‌నెస్ప్రోగ్రామ్, చెక్ & వ్యాలిడేటెడ్ యుపిఐ హ్యాండిల్స్, 'సార్థి' మొబైల్యాప్, సెంట్రలైజ్డ్ ఫీ కలెక్షన్ మెకానిజం, స్టాండర్డైజ్డ్ కాంట్రాక్ట్ నోట్స్,వినియోగదారుల గిరాకీ పరిష్కార మెకానిజమ్స్, నేషనల్ ఫైనాన్షియల్ లిటరసీక్విజ్ వంటి ప్రారంభాలన్నీ పెట్టుబడిదారుల హక్కులను బలపరిచే దిశగా రూపొందించబడ్డాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (లీడ్ ఎంఐఐ) భాగస్వామ్యంతో సెక్యూరిటీస్ అండ్ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఈ రోజు విశాఖపట్నంలో 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైనభవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగా ఆర్ఐఎస్ఎ (రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్నెస్)ను విజయవంతంగా నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులు హాజరయ్యారు, ఇందులో 70% మంది మహిళలు పాల్గొన్నారు. మెగా ఆర్ఐఎస్ఎకు ముఖ్య అతిథిగా మిస్టర్ జి. రామ్ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,సెబీ హాజరయ్యారు. "మెగా ఆర్ఐఎస్ఎ కార్యక్రమంలోముఖ్య అతిథిగా ప్రసంగించిన జి. రామ్ మోహన్ రావు, ఆర్థిక అక్షరాస్యత, పెట్టుబడిదారులరక్షణపై సెబీ యొక్క అచంచలమైన కట్టుబాటును హైలైట్ చేశారు. వేగంగా మారుతున్న మార్కెట్పరిస్థితులలో, సమాచారం మీద ఆధారపడిన పెట్టుబడి నిర్ణయాల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెక్యూరిటీల వ్యాపారానికి సంబంధించి ఎప్పుడూసెబీ రిజిస్టర్డ్ మధ్యవర్తులను మాత్రమే వినియోగించాలని ఆయన ప్రేక్షకులను హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, విశాఖపట్నం జిల్లాకలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ పాల్గొన్నారు." మెగా ఆర్ఐఎస్ఎ కార్యక్రమానికిదీప్తి అగర్వాల్, చీఫ్ జనరల్ మేనేజర్, సెబీ కీలక దిశానిర్దేశక మార్గదర్శకత్వం అందించగా,శ్రీ కృష్ణ కాంత్ పటేల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్), విశాఖపట్నం తన విలువైనసహకారాన్ని అందించారు.

**మెగా ఆర్ఐఎస్ఎ ముఖ్యాంశాలు, నిపుణుల భాగస్వామ్యం:** మెగా ఆర్ఐఎస్-ఎలో "ఆర్థిక స్వాతంత్ర్యం కోసం వ్యక్తిగత ఆర్థిక నిర్వహణను అర్థం చేసుకోవడం"అనే అంశంపై విశ్లేషణాత్మక ప్యానెల్ చర్చ, "న్యూ-ఏజ్సైబర్ మోసాలు & స్కాములువాటిని ఎలా నివారించాలి" అనే అంశంపై జాగ్రత్తనుతెలియజేసే ప్రెజెంటేషన్, "సెబీ ఇన్వెస్టర్అవగాహన పరీక్ష & ఇటీవల వెలుగులోకి వచ్చిన మార్పులు" అనే అవగాహన సెషన్,అలాగే "మనీ మ్యాటర్స్: ఆర్థిక స్వాతంత్ర్యంకోసం ఆర్థిక ప్రణాళిక" అనే ఫైనాన్షియల్ ప్లానింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి. పాల్గొనేవారిని మరింత నిమగ్నం చేయడానికి, చురుకైన భాగస్వామ్యానికిప్రోత్సాహం కల్పించడానికి, ఫైనాన్షియల్ క్విజ్‌ను నిర్వ హించారు. అనంతరం, ఎన్ఎస్ఈ, ఇతర మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా పెట్టుబడిదారులకు ప్రత్యక్షంగా సమాచారం, మార్గదర్శకత అందించబడింది, ఇది వారిలో అవగాహనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషించింది.

# చదువుకునే వయసులో విద్యార్థులు దుర్వ్యసనాల మాయలో పడి చిక్కుకోవద్దు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, మచిలీపట్నంలోని కేంద్రీయ విద్యాలయంలో నేడు సమాజంలో పెరుగుతున్న డిజిటల్, సైబర్ నేరాల పై అవగాహన, రహదారి భద్రతా ప్రమాణాలు ఏ విధంగా పాటించాలి, వివిధ రకాల నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పలు అంశాలు గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ సమాజంలో నేడు జరుగుతున్న డిజిటల్, సైబర్ నేరాలు, ఇతర రకాల నేరాల గురించి విద్యార్థులకు వివరిస్తూ, అవగాహన కల్పించారు. వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం, ఫేక్ లింకులు క్లిక్ చేయడం,సోషల్ మీడియా దుర్వినియోగం వంటి విషయాలపై అంశాలపై స్పష్టతనిచ్చారు. అరెస్ట్ అంటే కేవలం భౌతికంగా చేసేదే గాని ఫోన్ కాల్స్ ద్వారా సాంకేతికత ఆధారంగా చేసేది కాదని, డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులను మీ తోటి వారిని చైతన్యం చేయాలని తెలిపారు.మన వ్యక్తిగత రహస్యాల గోప్యతే మనల్ని సైబర్ నేరాల బారిన పడకుండా రక్షిస్తుందని కనుక మీ సమాచారాన్ని వీలైనంత గోప్యంగా ఉంచాలని తెలిపారు.ప్రజల రక్షణ కోసం పోలీసు వారి యొక్క చట్టాల గురించి తెలియజేస్తూ ఐపిసి, సిఆర్పిసి, ఇండియన్ పీనల్ కోడ్ రూపాంతరం చెంది ప్రస్తుతం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం గా మారాయని తెలిపారు. చదువుకునే వయసులో విద్యార్థులు దుర్వ్యసనాల మాయలో పడి చిక్కుకోవద్దని, గంజాయి,మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల వినియోగం వంటి వాటికి దూరంగా ఉండాలని వాటిని వినియోగించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తెలియజేశారు.మీ లక్ష్యం ఎప్పుడు ఉన్నతంగా ఉండాలని, అందరికీ ఆదర్శంగా మీ ఆలోచనలు ఉండాలని, ఈ వయసులో మనం తీసుకునే నిర్ణయాలే మన జీవితాన్ని నిర్దేశిస్తాయని దిశా నిర్దేశం చేశారు.అలాగే రహదారి భద్రతపై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల పాటింపుతో మన ప్రాణాలు మనమే రక్షించుకోవచ్చని తెలిపారు. మైనర్లు వాహనాలు వినియోగించే రాదని, హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలు నడపాలని, తాగి వాహనం నడపడం వంటి నేరాలపై చట్టపరమైన పరిణామాలను వివరించారు. విద్యార్థుల్లో సరైన అవగాహన కలిగినపుడే భవిష్యత్ సమాజం సురక్షితంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజలకు మంచినీళ్లు కూడా అందటం లేదు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు కనీస సేవలైన మంచి నీళ్లు కూడా అందని దుస్థితి కొనసాగుతోంది. కార్పొరేటర్‌లుగా గెలిచి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ, తగిన స్పందన లేకపోవడం విచారకరం. ముఖ్యంగా మనం ఫోన్ చేసినా, పట్టించుకోకుండా, కూటమి ప్రభుత్వం నియమించిన ఇన్చార్జ్‌ల మాటలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అని మున్సిపల్ కమిషనర్‌ను మేయర్, కార్పొరేటర్లంతా కలిసి నిలదీశారు. ప్రజల తాగునీటి సమస్యలు, ట్యాంకర్లు పంపకపోవడంపై వివరంగా చర్చ జరిగింది. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, ఇకపై ఇటువంటి పొరపాట్లు జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల శ్రేయస్సే మాకు ముఖ్యమని మేయర్, కార్పొరేటర్లు తెలియజేసారు.

## పిల్లా అంకమ్మ రావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**గన్నవరం, ఆగస్టు 6, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రజల మన్ననలు పొందిన మాజీ ఎం.పి.డి.ఓ. అధికారి స్వర్గీయ పిల్లా అంకమ్మ రావు స్మృతికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామంలోని స్పందన మానసిక వికాస కేంద్రంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ పిల్లా అంకమ్మ రావు ఒక సానుభూతి గల ప్రజాసేవకుడు. ఆయన సేవలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని పేర్కొన్నారు. స్వర్గీయ అంకమ్మ రావు జ్ఞాపకార్థంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో దివ్యాంగ బాలలకు అవసరమైన వస్తువులు అందజేయడం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రేమ, మానవత్వం, సామాజిక బాధ్యతను ప్రజల్లో నాటే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణ కుమారి (భార్య), కుమారులు మనోజ్ రాజీవ్, వివేక్ నారాయణలకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పందన కేంద్ర సిబ్బంది, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతో పోష్టికాహార గ్రాహ్యత



**పెదపారుపూడి ఆగస్టు 6 మేజర్ న్యూస్:** బాలికలలో రక్త హీనతను తగ్గించి పోషకాహార గ్రాహ్యతను పెంచడానికి నులిపురుగుల నిర్మూలన దోహదం చేస్తుందని పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈనెల12 వ తేదీ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని 1 నుండి 19 సంవత్సరాల బాలబాలికలకు అవసరమైన డీ వార్మింగ్ మాత్రలను బుధవారం మండల వైద్యాధికారులతో కలిసి మండల విద్యాశాఖ అధికారి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లకు అందజేశారు. యలమర్రు పిహెచ్ సీ వైద్యాధికారి డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మండలం లోని 1నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఈ నెల 12 న నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేయడం జరుగుతుందని, ఆ రోజు అవకాశం లేని వాళ్లకు ఈ నెల 20 వ తేదీన తిరిగి వేయడం జరుగుతుందన్నారు. అనంతరం నులిపురుగుల నిర్మూలన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పెదపారుపూడి పిహెచ్ సి వైద్యాధికారి డా.శ్రావిక, ఎంఈఓ-2 సురేష్, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు అరుణ కుమారి, ఎం.పి.హెచ్.ఈ.ఓ లు చంద్రశేఖర్, నగేష్, అంకిరెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు ఆగస్టు 6 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ చాట్లవానిపురం లో పల్లె వివేక్ మరణించగా బుధవారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నివాళులర్పించారు. వివేక్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనదికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 26-07-2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జి.ఓ.ఎం.ఎస్.నెం. 134, తేది 26-07-2025 ద్వారా, అనదికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని పొడిగించి సవరణ ఉత్తర్వులు జారీచేశారు. ఈ పథకం క్రింద రాష్ట్రంలో తేది.30-06-2025 వరకు వేసిన అనదికార లే-అవుట్లు / ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము, 14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించుట జరిగినదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం బుధవారం ఉదయం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తు ప్రక్రియను తెలిపారు లైసెన్సు సర్వేయర్ /ఇంజనీర్లు / ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్ (నాన్-లే-అవుట్) లో ఉన్న మీ స్థలం ప్లాన్లు తయారు చేయించుకోని, అపరాధ రుసుములో 50% (లేదా కనిష్టం రూ.10,000) చెల్లించి, తేదీ.26-07-2025 నుండి 90 రోజులు లోపు (24-10-2025లోపు) ఆన్లైన్‌లో (http://lrsdtcp.ap.gov.in) దరఖాస్తు చేసుకోవాల్లని అన్నారు. కార్పొరేషన్ సిబ్బంది క్షేత్ర తనిఖీ తర్వాత మిగిలిన రుసుములు, 14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకోగలరని, ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తు దారులు బాలన్స్ ఫీజులు డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్ధీకరించుకోవాలని అన్నారు. క్రమబద్ధీకరించని అనధికార లేఅవుట్లు / ప్లాట్లను నిరంతర నేరంగా పరిగణించి, చట్టం ప్రకారం ఉదాహరణాత్మక జరిమానా విధించబడుతుందని, అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ, స్వేచ్ఛా కాలువ సదుపాయాలు అనుమతించబడవని, అటువంటి ఆమోదం లేని లేఅవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ యొక్క "నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్"లో నమోదు చేయబడతాయి, అటువంటి స్థలములలో ఏదైనా అమ్మకం/హస్తాంతరణ లేదా లావాదేవీలు అనుమతించబడవని, భవన ఆమోద అధికారి ద్వారా అటువంటి ఆమోదం లేని లే-అవుట్లు/ప్లాట్లలో కట్టడ అనుమతులు పరిగణించబడవు. కావున అనధికార లే-అవుట్లు/ ప్లాటుల యజమానులు వారి ప్లాటులను క్రమబద్ధీకరించుకొనుటకు గాను, ప్లాట్ల యజమానులకు రాయితి కలదని కమిషనర్ అన్నారు. 14% ఓపెన్ స్పేస్ చార్జిలలో 50% రాయితీ. 45 రోజులలోపు (తేది. 10-09-2025 లోపు) పూర్తి రుసుము చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 10% రాయితీ. 45-90 రోజుల మధ్య (24-10-2025 లోపు) చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 5% రాయితీ. రైల్వే / రక్షణ శాఖల మార్గదర్శకాలలో పేర్కొన్న షరతులను పాటించాలి, రైల్వే/రక్షణ శాఖల నుండి ముందస్తు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అవసరం లేదని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

డెవలపర్లు / భూమి యజమానులు అనధికార లే-అవుట్లు (నాన్-లే-అవుట్లు) లో ఉన్న అన్ని ప్లాట్ల వివరాలు, లే-అవుట్లను వెంటనే విజయవాడ నగరపాలక సంస్థకు స్వయంగా / ప్రతినిధి ద్వారా సమర్పించాలని, అనధికార టి-అవుట్లు / ప్లాట్ల యజమానులు, ఈ 90 రోజుల లో (తేది. 24-10-2025 లోపు) ఆన్లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొనగలరని కమిషనర్ తెలిపారు. మరిన్ని వివరముల కొరకు విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించగలరని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

## నూతన అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలసిన అంగన్వాడీ టీచర్స్



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కంభంపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కొప్పుల శౌరిని బుధవారం ఖమ్మంపాడు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కొప్పుల సౌరి కు శాలవతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# అనదికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ







**గుడ్లవల్లేరు ఆగస్టు 06 మేజర్ న్యూస్:** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహిస్తున్న జీరో సెమిస్టర్‌లో భాగంగా మూడవ రోజు బుధవారం విద్యార్థులపై యోగ, ధ్యాన ప్రక్రియల ప్రభావం, విద్యార్థి వ్యక్తిగత ఎదుగుదలకు జీవన నైపుణ్యాల ప్రాముఖ్యత అను అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలియజేశారు. విజయవాడ నుండి ఆధ్యాత్మిక, యోగ-ధ్యాన గురువు రఘు గురూజీ విచ్చేసి విద్యార్థి దశలో జ్ఞాన సముపార్జనకు యోగ, ధ్యానం ఏ విధంగా ఉపయోగపడుతాయో వివరించారు. రోగం లేకుండా జీవించడమే యోగమనీ, నేటి పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులు సులభంగా ఒత్తిడికి లోనవుతున్నారనీ, దానికి కారణం వయసుకు మించిన విద్యా భారం, ఆహారపు అలవాట్లు, ఒంటరితనం, నిద్రలేమి వంటివి కారణాలుగా పేర్కొంటూ తద్వారా మనఃశ్శాంతికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిద్ర లేచింది మొదలు ప్రతి మనిషి ఏదో ఒక ఒత్తిడికి తరచుగా గురవుతూ, మానసిక అలజడి పొందుతారనీ, దానిని అధిగమించుటకు మన పూర్వీకులు మనకు అందించిన ఏకైక మార్గం, యోగ మంత్రమనీ రఘు గురూజీ అన్నారు. సుఖ జీవనానికి అలవాటు పడ్డ మనిషి కష్టాలు, సమస్యలు కొనితెచ్చుకుంటున్నాడనీ తద్వారా రోగాల బాట పడుతున్నాడనీ ఆయన అన్నారు. వ్యక్తిగతంగా విద్యార్థి దశనుండే ఎదగాలంటే ప్రతి ఒక్కరు శారీరక శ్రమ చేయాలని, కష్టపడడం జీవితంలో భగవంతుడు కల్పించిన ఒక ఆధ్యాత్మిక అదృష్టమనీ, ప్రస్తుత తరానికి కష్టం విలువ తెలియజేయవలసిన ప్రధాన బాధ్యత తల్లిదండ్రులదే అని రఘు గురూజీ అన్నారు. రూపాయి సంపాదన విలువ తెలియాలంటే ప్రతి విద్యార్థికి ముందుగా కష్టం విలువ తెలుసుకోవాలనీ, కష్టాన్ని గుర్తు చేసేవాడే గురువని ఆయన హితవు పలికారు. యోగ సాధనలో కీలకమైనవి శ్వాస ప్రక్రియలను మానవుని జీవితం శ్వాసతోనే ఆరంభమై శ్వాస ఆగిపోవడంతో ముగుస్తుందని అందుకొరకు ఎవరి శ్వాస అయితే క్రమబద్ధీకరింపబడుతుందో అటువంటివారు జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతంగా జీవించగలరనీ, శ్వాసను క్రమబద్ధీకరించుటకు మన పూర్వీకులు, ఋషులు మనకు అందించిన విలువైన ప్రక్రియలే వ్యాయామాలు, ప్రాణాయామాలుగా రఘు గురూజీ పేర్కొన్నారు. విద్యార్థి వ్యక్తిగత ఎదుగుదలకు జీవ నైపుణ్యాల ఆవశ్యకత అవసరమన్నారు. పుస్తక జ్ఞానం మస్తిష్కానికని జీవ నైపుణ్యాలు జీవన గమనానికి, జీవిత సాఫల్యానికని ఉద్బోధ చేశారు. విద్యా నైపుణ్యాలకి తోడుగా బ్రతకడానికి జీవ నైపుణ్యాలు కూడా చాలా అవసరమని అన్నారు. ఇంజనీరింగ్ విద్య సంక్లిష్టమైనదనీ దానికి గణిత నైపుణ్యాలతో పాటుగా జీవ నైపుణ్యాలైన సృజనాత్మకత, భావప్రసార నైపుణ్యాలను ప్రణాళిక బద్ధంగా అనుసరించాలనీ తద్వారా విద్యార్థి భవిష్యత్తు ప్రగతి పథంలో పయనిస్తుందనీ అభిప్రాయపడ్డారు. అనంతరం ముఖ్య అతిథి రఘు గురూజీ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాఎం పి.రవీంద్ర బాబు, డైరెక్టర్ డాక్టర్ జి. వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ లు జ్ఞాపికతో సత్కరించిరు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి. హెచ్. శాస్త్రి, యాజమాన్య, వివిధ విభాగాధిపతులు. ఎస్.ఐ.పి.- 2025 కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.ఆర్.శ్రీనివాస్, డాక్టర్ ఎస్.సురేష్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.నవీన్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ఒకరికొకరు సహకరించుకోవాలని ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అసిస్టెంట్ కమాండర్ కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నదీ పరివాహక ప్రాంతమైన పులిగడ్డ పల్లె పాలెంలో సర్పంచ్ డాక్టర్ దాసరి విజయకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నాగమల్లేశ్వరరావు, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం పర్యటించింది. విపత్తులు వచ్చిన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ధైర్యంగా ఉండాలని కోరారు. విపత్తుల సమయంలో గ్రామస్తులు అధికారులకు,సర్పంచ్ కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి మ్యాట్లు( చాపలు) ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వర రావు,మండలి దినేష్ ఆర్ఐ బాలాజీ, విఆర్ఓ సంతోష్ పాల్గొన్నారు.

## ఎరువులు అందించడంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు : ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు ఆగస్టు 6 మేజర్ న్యూస్ :** రైతులకు అవసరమైన రసాయనిక ఎరువులను అందించడంలో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు యూరియా, డి.ఏ.పి ఇతర ఎరువులను రైతులకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎరువుల పంపిణీ పరిశీలనలో భాగంగా ఆయన బుధవారం పామర్రు లోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని పరిశీలించారు. రైతులందరికీ వారి అవసరాల మేరకు ఎరువులను సక్రమంగా అందించాలని ఈ సందర్భంగా ఆయన దుకాణ యజమానులకు సూచించారు. అలాగే రైతులకు కనిపించే విధంగా స్టాకు వివరాలను దుకాణాల ముందు ప్రదర్శించాలని ఆయన సూచించారు. రైతులందరికీ సరిపోయే విధంగా ఎరువులను అందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులు దుకాణాలు, సహకార సంఘాల నుండి వారికి సరిపోయే విధంగా ఎరువులను తీసుకు వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన స్థానిక వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, వ్యవసాయ శాఖ స్థానిక సహాయ సంచాలకురాలు బి.స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారిణి వి.శివనాగరాణి, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య నందు
చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999